కథ

# సర్దుబాటు

డా.పి.యస్.ప్రకాశరావు

"ఎంత చెప్పినా వినిపించుకోలేదు బాబాయ్. 'మిమ్మల్నందర్నీ దేవిరిస్తూ బతకాల్సిన ఖర్మ నాకేం పట్టలేదు, కలో గంజో నా ఇంట్లోనే తాగుతాను. బతకలేకపోతే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను. అంతేగానీ నీ గుమ్మం తొక్కను' అంటూ వెళ్లిపోయింది. ఇప్పుడే బస్సెక్కించి వచ్చాను. మనసు బాగుండక నీకు ఫోన్ చేసి చెబుతున్నాను"

"........."

"ఏంటీ నిజంగానా? ఎప్పుడూ?"

"........."

"సరే! ఆదివారమైతే నేను ఇంటి దగ్గరే ఉంటాలే. తప్పకుండా రా! నీ కోసం ఎదురుచూస్తుంటాను"

ఫోన్ డిస్కనెక్ట్ చేసి కుర్చీలో కూర్చున్నాడు సూర్యం.

"పద్మా! బాబాయ్ వస్తున్నాడంట ఆదివారం" సంతోషంగా చెప్పాడు భార్యకు.

"ఎవరూ రామారావు మావయ్యా?" స్వరంలో ఆనందం వ్యక్తమవుతుండగా అందామె.

రామారావు గవర్నమెంట్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్‌గా చేస్తున్నాడు. అపారమైన జ్ఞానం సంపాదించాడు. ఎలాంటి క్లిష్టమైన విషయాన్నయినా అరటిపండు వలిచిపెట్టినట్టు విశ్లేషించి చెప్పగల నేర్పు వుంది. సూర్యానికి మనోబలం రామారావే. చదువు, ఉద్యోగం, పెళ్లి వంటి విషయాల్లోనే కాదు ఏ చిన్న పనికైనా సరే ఆయన్ని సంప్రదించకుండా మందడుగు వేయడు సూర్యం. అందుకే ఆయన రాక గురించి తెలిసి అంత ఆనందం. క్రితం రోజు నుంచీ మూడీగా వున్న పద్మిని హుషారుగా వంటగదిలో పనులు చక్కబెడుతోంది. పిల్లలు స్కూలుకి తయారయ్యే హడావిడిలో రామారావు వస్తున్నాడన్న విషయం వినలేదు. లేదంటే ఎగిరి గంతేసేవారే.

సూర్యానికి తలమీద నుంచి పెద్ద బరువు దిగిపోయినట్టు అనిపిస్తోంది. కుర్చీలో కూర్చుని ముందు రోజు సాయంత్రం జరిగిన విషయాలు మననం చేసుకోసాగాడు.

* * *

పక్క ఊళ్లో వున్న స్నేహితుడింట్లో ఫంక్షన్‌కి వెళ్లి వస్తూ తల్లికి మందులు కొనుక్కుని ఇంటికి వచ్చాడు సూర్యం.

"పద్మా! ఈ మాత్రలు మా అమ్మకిచ్చి ఉదయం ఒకటీ సాయంత్రం ఒకటీ వేసుకోమను. వంటలలో ఉప్పు తగ్గించమన్నారు. ఊరగాయల వంటివి వాడడం తగ్గిస్తే బిపి తొందరగా కంట్రోల్ అవుతుందని చెప్పారు డాక్టరుగారు" మందుల కవరు చేత్తో పట్టుకుని భార్యను పిలిచాడు.

ఆమె చదువుతున్న పత్రికను టీపాయ్ మీదికి విసిరికొట్టి "మీరే ఇవ్వండి" అంటూ విసురుగా వంటగదిలోకి వెళ్లిపోయింది.

'తను లేనప్పుడు ఏదో జరిగింది' అనుకున్నాడు మనసులో. పిల్లల గదిలోకి తొంగి చూశాడు. తల్లి ముడుచుకుని పడుకుంది. మామూలుగా అయితే 'ఈవేళ ఆదివారం ఆఫీసు వుండదు, ఎక్కడికెళ్లావు?' అనడిగేది. అలా జరగలేదంటే తన అనుమానం నిజమే అయి వుంటుందని ధృఢపరుచుకున్నాడు.

"టీ తీస్కోండి. నీళ్లు పెట్టాను స్నానం చేద్దురుగాని" అంటూ టీపాయ్ మీద టీపెట్టి మరో మాటకి అవకాశం ఇవ్వకుండా వెళ్లిపోయింది పద్మిని.

"నాన్నా! నానమ్మ అన్నం బైటకి విసిరేసింది మధ్యాహ్నం" ఆట మధ్యలో ఆపేసి పరుగెత్తుకుంటూ వచ్చినట్టుంది ఒగురుస్తూ చెప్పింది హారిక.

"నాన్నా! నాన్నా! అమ్మకీ నానమ్మకీ గొడవైపోయింది మధ్యాహ్నం" అన్నాడు వంశీ.

"నానమ్మ ఏమీ తినలేదు మధ్యాహ్నం నుంచీ పడుకునే వుంది" అంది హారిక.

ఒకరికంటే ఒకరు ముందు చెప్పాలని పోటీ పడుతున్నట్టుగా చెబుతున్నారిద్దరూ.

సూర్యం వాళ్లను మాట్లాడనివ్వలేదింక. "సరే! నేను కనుక్కుంటాను గానీ అరటిపళ్లు తెచ్చాను. చెరొకటీ తీసుకుని బైటకి వెళ్లి ఆడుకోండి" అంటూ పాలిథిన్ కవర్లోంచి అరటిపళ్లు తీసి ఇచ్చాడు. పిల్లలు బైటకి వెళ్లిపోయారు.

"అమ్మా! లే.. ఇవిగో అరటి పళ్లు తెచ్చాను తీసుకో" అన్నాడు రెండు అరటిపళ్లు చేత్తో పట్టుకుని.

"నాకేం వద్దురా! పొద్దుటే బస్సెక్కించెయ్. నేను ఇంటికి వెళ్లిపోతాను"

"సరే! వెళ్లాలనుకుంటే వెళ్దువుగానీలే! ముందు ఇవి తీసుకో"

"ఏం? ఎందుకెళ్లిపోతానంటున్నావమ్మా? మా యావిడ ఏమైనా అందా? అని ఒక మాట అడిగావా? అడగవు. ఎందుకడుగుతావు? పెళ్లాం అంటే అంత భయమన్నమాట" తన మనసులో వున్న అక్కసునంతా వెళ్లగక్కేసింది.

వున్నట్టుండి వంటగదిలో పాత్రల చప్పుడు రెట్టింపయింది.

"ముందు తిను. నేను ప్రయాణం చేసివచ్చాను. తర్వాత మాట్లాడదాం"

రెండు నిమిషాల్లో రెండరటి పళ్లూ తినేసి "నన్ను పొద్దుటే బస్సెక్కించేయ్ అబ్బాయ్" అంది. స్వరంలో మార్పు వచ్చింది.

"నువ్వు రెండ్రోజులకోసారి బీపీ ఎక్కువై పడిపోతున్నావ్! వంటా అదీ ఎలా చేసుకుంటావ్? ఎలాగోలా ఇక్కడే మాతోపాటు ఉండొచ్చుకదా"

"ఎందుకూ వుండడం? మీయావిడ చేత మాటలు పడడానికా? ఏదో సామెత చెప్పినట్టు ఇంతబతుకూ బతికి... నేను పెద్ద తలనొప్పి అయిపోయానంట.. మిమ్మల్ని బాధ..."

"నేనా మాట ఎందుకన్నానో చెప్పరేం?" చేస్తున్న పని ఆపేసి విసురుగా వచ్చింది పద్మిని.

"ఎందుకైనా అంటావ్! లక్షల్లక్షలు కట్నాలు తెచ్చావ్ కదా!" బట్టలు తన సంచిలో సర్దుకుంటూ అంది.

“అదిగో మళ్లీ అదే మాట. పదేళ్ల నుంచి అదే పాట. నేను ఏమీ తేలేనని తెలిసే మీ కొడుకు చేసుకున్నారు. ఏం? ఆ రోజు మీకు...”


పిల్లలు వస్తున్న చప్పుడు వినిపిస్తే ఆమె మాటలకు అడ్డు తగిలాడు సూర్యం. “పద్మా! ప్లీజ్! తర్వాత మాట్లాడుకుందాం”

“ఛీ! జీవితమంతా ఒకటే సాధింపైపోయింది” జీరబోయిన గొంతుతో అంటూ వేగంగా వెళ్లిపోయింది పద్మిని.

అప్పుడే లోపలికి వచ్చిన పిల్లలు తల్లి ముఖకవళికల్ని చూసి మౌనంగా వుండిపోయారు. కూతురుచేత మంచినీళ్లు తెప్పించి తల్లికిచ్చాడు మాత్రలు వేసుకోమని. పిల్లలిద్దర్నీ స్నానం చేసి భోజనం చెయ్యమని పంపించేశాడు.

“ఒరే! నాకు మధ్యాహ్నం రుచీపచీ లేని చప్పిటి కూడు...” సూర్యం ఆమెని మాట్లాడనివ్వలేదు. “నేను స్నానం చేసి వస్తాను. కాసేపు పడుకో” అంటూ బైటకి వచ్చేశాడు.

భోజనాల సమయంలో మళ్లీ చిర్రుబుర్రులు మొదలవుతాయేమోనని తనే దగ్గరుండి తల్లికి కావలసినవన్నీ వడ్డించి భోజనం పూర్తి చేయించాడు. పిల్లలు పడుకున్నాక డాబా మీదికి వెళుతూ “పద్మా! నీ పనులు పూర్తయ్యాక రా! కాసేపు కూర్చుందాం” అన్నాడు.



సూర్యం తల్లి ఎప్పుడు వచ్చినా ఏదో గొడవ జరగడం పరిపాటైపోయింది. సూర్యానికి ఇద్దరు అన్నలున్నారు. వాళ్లు తల్లిని సరిగా పట్టించుకోరు. వదినెలు గయ్యాళులే అయినా తల్లి మాటలు విసరడంలో వారికేమీ తీసిపోదు. అందుకే ఎప్పుడైనా ఉండాల్సి వస్తే తన దగ్గరికే వస్తుంది. పద్మినికి పెళ్లయిన కొత్తలో అత్తగారి పట్ల కృతజ్ఞత ఉండేది. కానీ అది క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దానికి కారణం తల్లి మనస్తత్వమే అని సూర్యానికి తెలుసు.

“చెప్పండి! రేపొద్దుట టిఫినుకీ కూరలకీ కావలసినవన్నీ చూసుకుని రావడానికి ఇంత సమయం పట్టింది” అంది పైటచెంగుతో చేతులు తుడుచుకుంటూ పద్మిని.

“ఏమీ లేదు పద్మా! ఆ వయసులో జిహ్వాచాపల్యం వుంటుంది. నువ్వు తన ఆరోగ్యం గురించే అలా చేస్తున్నావనే ఆలోచనగానీ, జరగబోయే పరిణామాలను ఊహించే వివేకంగానీ వుండవు. ఏం చేస్తాం? తనకెలా కావాలంటే అలా తిననిస్తే సరిపోతుందేమో”

“సరే! తిననిస్తాను. మొన్నటి పరిస్థితి మళ్లీ ఎదురైతే ఆ సేవలన్నీ ఎవరు చేస్తారు? మీరు ఆఫీసు నుంచి వచ్చి చేస్తారా?”

సూర్యం దగ్గర సమాధానం లేదు. నాలుగు రోజుల క్రితం హైబీపీ వచ్చి తల్లి బాత్రూం దగ్గర కళ్లు తిరిగి పడిపోవడం, పద్మిని పక్కింటి వాళ్ల సాయంతో ఆమెను మంచం మీదకి చేర్చడం, పాడైన బట్టలన్నీ శుభ్రం చేయడం వంటివన్నీ గుర్తొచ్చి మౌనంగా వుండిపోయాడు.

మళ్లీ తనే అంది- “ఆమె జిహ్వాచాపల్యం గురించి తెలుసుండి! అందుకే ఆమె ఆరోగ్యంగా వున్నంతకాలం ఏమడిగితే అది చేసిపెట్టాను. పిల్లలతో సమానంగా వడ్డించాను. పైగా నేను చేసిపెట్టడానికి పెద్ద వాళ్లంటూ నాకు మాత్రం ఎవ

రున్నారు? కానీ ఆమెకు అర్థం కావడంలేదు. ఇంటికొచ్చిన గెస్టుల ముందూ, పక్కింటి వాళ్లముందూ నా పుట్టుపూర్వోత్తరాల గురించి మాట్లాడుతుంటే ఎన్నాళ్లని సరిపెట్టుకోను" కన్నీళ్లు పెట్టుకుంటూ అంది.

"ఛ..ఛ! అలా బాధపడకు. నీ గురించి నాకు తెలుసు కాబట్టే నిన్నెప్పుడూ ఈ విషయం గురించి ఏమీ అనలేదు"

"అవును మీరెప్పుడూ నన్నేమీ అనలేదు.. 'అంటే అన్నాదిలే పట్టించుకోకు' అనే మాట తప్ప"

"సరే! ఈ విషయాన్ని ప్రస్తుతానికి వదిలేద్దాం. రేపు మా అమ్మను పంపిస్తాను. కొన్నాళ్లు ఆ పల్లెటూళ్లో వుండి వస్తుంది. బాబాయ్ రానీ! అప్పుడు మాట్లాడదాం" అన్నాడు సూర్యం.

బర్త్‌డే కోసం పిల్లలు ఎదురుచూసినట్టు భార్యాభర్తలిద్దరూ రామారావు కోసం ఎదురుచూడసాగారు. ఆయన వచ్చాక ఏమేం మాట్లాడాలో సూర్యం రిహార్సల్ చేసుకుంటున్నాడు. ఆయనతో మాట్లాడితే మనసుకి ఉపశమనం కలుగుతుందని పద్మిని ఆశిస్తోంది. చివరికి ఆరోజు రానే వచ్చింది.

ఇంటి ముందు ఆటో చప్పుడు విని సూర్యం, పద్మిని బైటకి వచ్చి ఒక చేతిలో బ్యాగ్ పట్టుకుని నడిచొస్తున్న రామారావును చూశారు. సూర్యం ఎదురెళ్లి బ్యాగ్ అందుకోబోతే "వద్దులేరా పద" అంటూ లోపలికి నడిచారాయన. పలకరింపులయ్యాక "రండి మావయ్యా! టిఫిన్ తింటూ మాట్లాడుకుందాం" అంది పద్మిని.

"నేను బస్సు దిగిన వెంటనే టిఫిన్ తిన్నానమ్మా! నీకు తీరిక దొరికాక కొంచెం టీ పెట్టు చాలు" అన్నాడు, న్యూస్‌పేపర్ తీసుకుని కుర్చీలో రిలాక్స్‌డ్‌గా కూర్చుంటూ.

"అవునూ! పిల్లలేరి?" అన్నాడు పేపర్లోంచి బయటకొచ్చి అటూ ఇటూ పరికించి చూస్తూ.

"ఇప్పుడే టిఫిన్ తిని ఆడుకోడానికి వెళ్లారు" అంటూ సూర్యానికీ రామారావుకీ టీ ఇచ్చి తన పనులు చూసుకోసాగింది పద్మిని.

"నా పెళ్లి కాకముందు మా అమ్మ బాగానే వుండేది బాబాయ్. కానీ ఆ తర్వాతే ఏది మాట్లాడినా నెగటివ్‌గా తీసుకుంటోంది" సంభాషణ ఏదో రకంగా ప్రారంభించాలనే ఉద్దేశంతో అన్నాడు సూర్యం.

"మీ అమ్మేకాదు, అసలు ఏ స్త్రీ అయినా అంతే. పెళ్లయ్యాక కోడలి కారణంగా కొడుకు తనకు దూరమవుతున్నాడనే ఆలోచన పెంచుకుంటుంది. దాన్నుంచే నెగటివ్ థింకింగ్ ప్రారంభమవుతుంది"

"కానీ తనకు కావలసినవన్నీ సమకూరుస్తున్నా అలాంటి నెగటివ్ థింకింగ్‌తో మమ్మల్ని బాధపెట్టడం భావ్యమంటావా?"

"ముమ్మాటికీ అనను. కానీ మీ అమ్మ విషయంలో నీకూ పద్మకూ ఒక పొరబాటు అవగాహన వుంది"

"మాకా?" ఆశ్చర్యంగా అడిగాడు సూర్యం.

"అవును. వృద్ధాప్యం వచ్చాక తిండీ బట్టా వంటి కనీసావసరాలు తీరిస్తే వాళ్లు కృష్ణా రామా అంటూ కాలక్షేపం చేస్తారని మీ అభిప్రాయం. కానీ వాస్తవం దానికి భిన్నంగా వుంటుంది. తరాల మధ్య అంతరం, వయసు, వాళ్లు పెరిగిన సమాజం వంటివన్నీ ప్రభావితం చేస్తూ ఉంటాయి. ప్రతి విషయాన్నీ తమ కాలం నాటి ఆలోచనతో చూస్తారు. కాబట్టి అసహనానికి గురవుతూ ఇంట్లోవాళ్లకు చికాకులు కలిగిస్తారు. అందుచేత ఘర్షణ అనివార్యం"

"అంతేనా? ఈ సమస్యకు పరిష్కారం లేదా?" నిరుత్సాహంతో అన్నాడు సూర్యం.

"పరిష్కారం లేదు. కానీ ఒక పని చెయ్. మీ అమ్మ మీద కోపం వచ్చినప్పుడు ఆమె మిమ్మల్ని పెంచడం కోసం పడిన తపన, ఎదుర్కొన్న సమస్యలు గుర్తుచేసుకో"

"ఏ తల్లయినా అప్పుడైనా ఇప్పుడైనా అలాగే తపన పడుతుంది కదా బాబాయ్. అందులో గొప్పేముంది?"

"కాదు, అప్పటి కాలం వేరు ఇప్పటి కాలం వేరు. చెప్పుకోదగిన మార్పులు లేకుండా జీవితాలను గడిపేసిన కాలం మీ అమ్మది. త్వరితగతిన మార్పులు జరుగుతున్న కాలం మీది. అంతేకాదు, ఆ కాలం స్త్రీలు తమ బాధ్యతల గురించే ఆలోచించారు. హక్కుల గురించీ, భవిష్యత్తు గురించీ ఆలోచించలేదు. ఆలో



## ఇంకా మూడేళ్లు...

కంగనా రనౌత్-అధ్యయన్‌ల ప్రేమాయణం ముగిశాక డినో మోరియాతో ఆమె దోస్తీ ప్రచారంలోకి వచ్చింది. అయితే ఈ వార్తల్ని ఖండించింది కంగనా. 'నాకిప్పుడు ఎవరితోనూ ప్రేమాయణాలు సాగించే తీరిక లేదు. దాదాపు పది సినిమాలు చేస్తున్నాను. ఇవన్నీ పూర్తవాలంటే మరో మూడేళ్లన్నా పడుతుంది. ఆ తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తాను. మూడే కాదు, ఐదేళ్లన్నా కావచ్చు. అప్పటి దాకా నా దృష్టంతా సినీ కెరీర్ మీదనే' అంటోంది కంగనా. అవును మరి, ఇప్పుడు నలుగురు నిర్మాతల దృష్టిలోకి వచ్చేసింది కదా, ప్రేమకథల పబ్లిసిటీ ఏమీ అవసరం లేదు మరి!

చించలేదు అనేకంటే ఆలోచించే పరిస్థితులు ఆనాడు లేవు అని చెప్పుకోవాలి. ఆనాటి స్త్రీ తను తిన్నా తినక పోయినా పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెంచి పెద్ద చేయాలని మాత్రమే తపన పడేది. ఇప్పటి స్త్రీ లాగా వృద్ధాప్యంలో తన పరిస్థితి ఏమిటి? రెక్క లొచ్చి పిల్లలు వెళ్లిపోయాక భర్తలేని పరిస్థితి వస్తే తనకు ఆధారం ఏమిటి? అని ఆలోచించేది కాదు. ఉదాహరణకు మీ అమ్మనే తీసుకో. కోడి తన పిల్లల్ని రెక్కల కింద పెట్టుకుని కాపాడినట్టు మిమ్మల్ని కాపా డింది"

"అంటే మా నాన్న పట్టించుకునేవాడు కాదా?"

"లేదు లేదు. పట్టించుకునేవాడు. కానీ మీ సంర క్షణ బాధ్యతంతా మీ అమ్మదే. మీకు చిన్న రోగం వస్తే అల్లల్లాడిపోయేది. రకకరాల గ్రామదేవతలకు మొక్కులు మొక్కేది. మీ నాన్న తెచ్చే ఆదాయం సరి పోక కొన్ని చోట్ల పనులు చేసేది. పనులంటే అంట్లు తోమడంలాంటి చిన్న చిన్న పనులనుకుంటున్నా వేమో! కాదు. గోడలకు సున్నాలు వేసేది. హోటల్లో పిండి రుబ్బేది. పొలంలో నాట్లు వేయడానికి వెళ్లేది"

"అవును బాబాయ్! నాకూ గుర్తుంది. నేను నాలుగో ఐదో చదివేటప్పుడు బడి నుంచి వచ్చేసరికి ఇంటి దగ్గరుండేది కాదు. వెదుక్కుంటూ వెళితే ఎవ రింటి దగ్గరో పనిచేస్తూ వుండేది. హోటల్లో మిగిలిన ఇడ్లీలు, పూరీలు మా ఇంట్లో కనిపించేవి" గతాన్ని గుర్తుచేసుకుంటూ అన్నాడు సూర్యం.

"అందుకే ఆమెను అర్థం చేసుకుంటూ సర్దుకుపో వాలంటున్నాను"

"నిజమే మావయ్యా! సర్దుకుపోవాలి. కానీ ఎంత కాలం? మా పెళ్లయి పదేళ్లు దాటింది. అప్పట్నుంచీ సర్దుకుపోతూనే వున్నాం" అంది పద్మిని.

"ఎంతకాలం అంటావేంటమ్మా! అసలు మీ అత్త గారు ఇంకెన్నాళ్లు బతుకుతుంది? ఒకసారి ఆలో చించు. పోనీ మన జీవితాలెంతకాలం? ఒక విషయం గమనించావో లేదో మనం నిత్యమూ ఎన్నో సందర్భా లలో ఎంతోమందితో సర్దుకుపోతూ వుంటాం. మనలో మన మాట నువ్వు నీ భర్తతో సర్దుకుపోవడం లేదా? ఆత్మపరిశీలన చేసుకుంటే తెలుస్తుంది"

"నేనంటే ఏదోలా సర్దుకుపోతాను బాబాయ్! కానీ పద్మ ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చింది. పైగా పెద్దగా చదువుకోలేదు"

"పద్మను కూడా సర్దుకుపొమ్మని చెప్పాలి. అసలు మీ ఇద్దరూ కూడా మీ అమ్మకెలా ఇష్టమో అలాగే ప్రవ ర్తించండి. పోనీ ప్రవర్తిస్తున్నట్టు కనిపించండి. సమస్య వుండదు"

"సాధ్యం కాదు బాబాయ్!" నిట్టూరుస్తూ అన్నాడు సూర్యం.

"ఎందుకనీ?" ప్రశ్నించాడు రామారావు.

"ఎందుకంటే నన్నూ పిల్లల్నీ పొద్దుటే పంపించడా నికి పద్మ మెషీన్‌లా పనిచేస్తుంటే నేను ఆ పనుల్లో తల దూర్చకూడదు. సెలవురోజుల్లో అయినా సరే ఇంటెడు చాకిరీతో పద్మ రెక్కలు ముక్కలు చేసుకుంటూ వుంటే నేను పూచికపుల్ల ముట్టుకోకూడదు. నెలకు మూడు రోజుల సంప్రదాయాన్ని పద్మ పాటించి తీరాలి. ఇలాంటివన్నీ జరిగితే అమ్మకిష్టం"

"సరేలేరా! పల్లెటూరి నుంచి వచ్చింది కదా! పట్నం పద్ధతులు తెలి యవు. పోనీ ఓ పని చెయ్యండి. ఇరుగు పొరుగిళ్లలో ఆమె వయసున్న వాళ్లుం టారు. వాళ్ల దగ్గరకెళ్లి కూర్చోమని చెప్పండి. కాలక్షే పమూ అవుతుంది, పట్నం పద్ధతులూ కొంచెం తెలు స్తాయి"

"ఆ...ఆ ముచ్చట కూడా తీరిపోయింది బాబాయ్! పక్కింటి సుభద్రమ్మ గారింటికెళ్లి కూర్చుందామధ్య. మాటల సందర్భంలో ఆమె తన కోడలి పుట్టింటి వైభవం గురించి చెప్పడమే కాకుండా మెట్టినింటికి తెచ్చుకున్న చీరసారెల గురించి చెప్పిందిట. అన్నీ విన్న అమ్మ పద్మ వివరాల గురించి ఆమెతో పూసగుచ్చినట్టు వివరించి చెప్పడం, ఆమె విని ఊరుకోకుండా పద్మను అడగడం, పద్మ బాధ పడడం అన్నీ జరిగాయి"

"పద్మ బాధ పడిందన్నావు కాబట్టి ఓ విషయం అడుగుతాను" అని రామారావు పద్మినిని దగ్గరికి పిలిచి-

"కట్నం ప్రసక్తి లేకుండా సూర్యం నిన్ను చేసుకో వడం మంచి విషయమా కాదా?"

"అదేంటి మావయ్యా! మంచి విషయమే"

"మరి ఆ విషయాన్ని ఎవరైనా ప్రస్తావిస్తే నీకు బాధ ఎందుకు?"

## బిర్యానీ భామ

బెంగాలీ భామ రీమాసేన్ ఇటీవల నటించిన 'యుగా నికి ఒక్కడు' సినిమా తమిళంలో విజయం సాధించకపో యినా తెలుగులో మాత్రం పర్వాలేదనిపించుకుంది. ప్రస్తుతా నికైతే తెలుగు సినిమాలు పెద్దగా లేకపోయినా తమిళంలో ఒకటి రెండు చాన్సులున్నాయి. రీమాసేన్‌కి హైదరాబాద్ అన గానే 'బిర్యానీ'యే గుర్తొచ్చి, నోరూరిపోతుందిట. ఇక్కడికొ చ్చిందంటే చాలు తనకి ఇంకేమీ అవసరం లేదట. తను ఎంతో ఇష్టంగా తినే ఫుడ్డు అంటే హైదరాబాద్ బిర్యానియే అని ముసిముసిగా నవ్వుతూ చెబుతుంది రీమా.



"..........."

పద్మిని మౌనంగా వుండిపోవడంతో మళ్లీ తనే అన్నాడు "ఎందుకంటే ఏ కట్నకానుకలూ లేకుండా అత్తింట్లో అడుగుపెట్టాననే గిల్టీ ఫీలింగ్ నీ మనసులో ఏ మూలో వుండిపోయింది. ఎవరైనా ఆ ప్రస్తావన తెస్తే దెప్పిపొడుస్తున్నట్టు ఫీలై బాధపడుతున్నావు. ముందు నీ మనసు లోంచి దాన్ని చెరిపెయ్"

ఆయన చెప్పినదాన్ని అంగీకరిస్తున్నట్టు పద్మిని మౌనంగా వుండిపోవడంతో మళ్లీ తనే-

"చూడు సూర్యం! సమాజం నిండా మీ అమ్మ లాంటి వాళ్లే ఉన్నారు. తరాలమధ్య అంతరమే ఈ ఘర్షణకు కారణం. రేపు మీరూ ముసలివాళ్లయ్యాక మీ కొడుకూ కోడలితో మీకు ఇదే పరిస్థితి ఏర్పడుతుంది" అన్నాడు.పద్మిని వెంటనే అందుకుని- "మేము అలా వుండం మావయ్యా! పిల్లల్ని అర్థం చేసుకుంటాం" అంది.

"అంటే మీ అత్తగారు నిన్నర్థం చేసుకోలేదనేగా నీ ఉద్దేశం. రేపు నీ కోడలు కూడా నీ గురించి అలాగే అనుకుంటుంది" రామారావు చిరునవ్వుతో అన్నాడు.

"నిజంగానా బాబాయ్!" అడిగాడు సూర్యం ఆశ్చర్యంతో.

"పద్మా! మా పిల్లల్ని మేం అర్థం చేసుకుంటాం అన్నావు చూడు, అసలు నీ పిల్లలు పెద్దవాళ్లయ్యాక ఎలా ప్రవర్తిస్తారో నీకు తెలుసా? అప్పటి సమాజాన్ని ఊహించగలవా? నీ కొడుకూ కోడలూ స్నేహితులతో కలిసి ఇంట్లోనే ఏ విస్కీనో తాగుతూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ వుంటే అర్థం చేసుకోగలవా నువ్వు? వయసొచ్చిన నీ కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి క్లబ్బులకో పబ్బులకో తిరుగుతోందని తెలిస్తే మౌనంగా వుండగలవా?"

పద్మిని షాక్ తగిలినట్టు ముఖం పెట్టడంతో సూర్యం అడిగాడు- "అంటే భవిష్యత్తులో ఇలాంటి మార్పులు వస్తాయంటావా?"

"మాట వరసకన్నాన్రా. తన కాలం నాటి ఆలోచనతో ఈ కాలాన్ని చూడడం మీ అమ్మ తప్పయితే, ఈనాటి ఆలోచనతో భవిష్యత్తును ఊహించడం మీ తప్పవుతుంది. అదే నేను చెప్పాలనుకుంది' అన్నాడు రామారావు.

భార్యాభర్తలిద్దరూ దీర్ఘాలోచనలో పడ్డట్టు మౌనంగా ఉండిపోవటంతో మళ్లీ తనే "మీ ఇద్దరికీ ఓ విషయం చెబుతున్నాను వినండి. పుట్టిన మనుషులు గాలికి పెరగరు. తల్లిదండ్రులు కళ్లల్లో పెట్టుకుని పెంచి పెద్దచేస్తారు. అది వాళ్ల బాధ్యత కూడా. అలాగే ఆ తల్లిదండ్రులు ముసలివాళ్లయ్యాక వాళ్ల ఆలనాపాలనా చూడడం పిల్లల బాధ్యత"

"నిజమే! బాధ్యతే. కానీ..." మధ్యలో జోక్యం చేసుకుంటూ ఏదో చెప్పబోయాడు సూర్యం.

రామారావు అతనికి అవకాశం ఇవ్వకుండా "తప్పదు. ఆ బాధ్యత నిర్వర్తించేటప్పుడు ముసలివాళ్లతో చాలా సమస్యలొస్తాయి. మాట పట్టింపులు, వాదోపవాదాలు, విసుగులు, చికాకులు...అన్నీ వస్తాయి. పిల్లలు తప్పు చేసినప్పుడు ఏం చేస్తాం? దెబ్బలాడతాం. కసురుకుంటాం. ఆ తర్వాత మళ్లీ మామూలే కదా! ముసలివాళ్లతో కూడా అంతే. వాళ్లు బతికున్నంత కాలం బాధ్యతతో భరించాలి. అది మానవ సంస్కారం" అన్నాడు.

భార్యాభర్తలిద్దరూ మౌనంగా వుండిపోయారు.

## అశిన్ దశ!

బాలీవుడ్‌లో ఎంతో హంగామాగా ప్రారంభమైన అశిన్ కెరీర్- క్రమంగా నత్తనడకన సాగుతున్నట్టుగా వుంది. 'గజిని' తర్వాత వచ్చిన 'లండన్ డ్రీమ్స్' ఫ్లాప్ కావడం అశిన్ కెరీర్‌కి మైనస్సే అయింది. తాజాగా ఆమె నటించవచ్చని అందరూ భావించిన మురుగదాస్ కొత్త చిత్రంలో అశిన్‌కి బదులుగా శృతి హాసన్ ఎంపిక కావడంతో అశిన్‌కి రోజులు బాలేవని నిరూపిస్తోంది. మురుగదాస్ రూపొందించిన తమిళ గజినీ, హిందీ గజినీ రెండింటిలోనూ హీరోయిన్ అయిన అశిన్‌కి అతడి కొత్త చిత్రంలో అవకాశం రాకపోవడం కాస్త విచారకరమే అని గుసగుసలాడుకుంటున్నారు సినీజనాలు.

